**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : ఫిబ్రవరి 22, 2017.

## చుక్కల భూములు అన్యాక్రాంతంపై దర్యాప్తు జరపాలి.

చుక్కల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వార్తలు వస్తున్న నేపధ్యంలో సమగ్ర దర్యాప్తు జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో సుమారు 24 లక్షల ఎకరాల భూములకు హక్కుదారులు ఎవరో నిర్ధిష్టంగా తేలనందున వాటిని చుక్కల భూములుగా గుర్తించారు. భూముల విలువలు బాగా పెరిగిన నేపధ్యంలో రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఈ భూములను కాజేయడానికి పెద్దలు ప్రయత్నం చేస్తున్నట్లు కధనాలు వస్తున్నాయి. అధికారుల సహకారంతో ఈ పనికి పూనుకుంటున్నారని తెలుస్తోంది. ఇప్పటికే అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వానికి చెందిన చుక్కల భూముల సాగుదారులుగా అడంగళ్‌లో తమ పేర్లను నమోదు చేయించుకుని ఈ భూములు కాజేయడానికి కుట్రలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చుక్కల భూముల అన్యాక్రాంతంపై సమగ్ర విచారణ జరపడానికి కమిటీని వెంటనే వేయాలని, వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ భూములన్నింటినీ పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

పి. మధు

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి